Phone: 27354 Regd. No. HNL 18

# ...్యుడు అస్తమించాడు!

కోటికో ఒక్కరుగా తప్ప అటువంటి వ్యక్తిని, వ్యక్తిత్వాన్ని చూడలేము మనం. ఆయనలో ఏదో దివ్యత్వం వుంది వుండాలి. అది జన్మతః సిద్ధించిందైనా కావచ్చు; కఠోర పరిశ్రమతో, కఠిన క్రమ శిక్షణతో తాను స్వయంగా నిర్మించు కొన్నదైనా కావచ్చు. అందరి వంటి మనిషి మాత్రం కాదు రామారావు గారు. మానవ రూపంలోని మహిమాన్విత శక్తి ఆయన. ఉత్తుంగ తరంగాలతో ఎగసిపడే కడలి వంటి హృదయం ఆయనది. దాని లోతు తెలుసు కోవడం అసాధ్యం. గలగల పారే గోదావరి, బిరబిర పరుగిడే కృష్ణమ్మలలో కన్పించే గాంభీర్యం, నిండు దనం వ్యక్తిత్వ వైశిష్ట్యం ఆయనలో దర్శించ వచ్చు మనం.



...మా... స్వీకారం చేసివుండిన రాజీవ్ ...న ఎన్టీఆర్ (ఫైల్ ఫోటో)

దాదాపు అర్థ శతాబ్దం పాటు రామారావు గారు ఆశేష ఆంధ్ర జనావళిని శాసించారు. తన కనుచూపుతో కదిలించారు; చేయి సైగతో పరవళ్లు త్రొక్కించారు; కొంటె చూపుతో పరవశింప చేశారు; తను కేక వేస్తే లక్షలాది జనం నేల ఈనినట్లు వీధుల్లో గుమి కూడినారు; జేజే నినాదాలు పల్కారు; తన రూపు కన్పిస్తే మైకం కమ్మినట్లు ప్రవర్తించారు; తాను కోట్లాది మంది గుండెలలో గుడి కట్టుకొని నివశించారు; జన హృదయాధినేతగా భాసించారు; ప్రజల ఆరాధ్య దైవంగా ప్రకాశించారు.

నటుడుగానే జగద్వి ఖ్యాతుడు, జన హృదయ చోరుడు రామారావు గారు. చిత్ర సీమలో రారాజుగా వెలుగొందారు. నటనలో - అది పౌరాణికం కాని, జానపదం కాని, సాంఘికం కాని, క్రైం చిత్రం కాని, వినోద భరితం కాని, మరేదైనా కాని ఆయనకు సాటి, పోటీ అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ లేరు. ఆంధ్ర దేశంలో భారత, భాగవత, రామాయణాది పురాణాలు; శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, రావణుడు, దుర్యోధనుడు, కర్ణుడు, అర్జునుడు వంటి పౌరాణిక పాత్రలు అంతగా ప్రాచుర్యం పొందడానికి కారకులు ఎన్టీఆరే ననడం అతిశయోక్తి కాదు. రాముడు, కృష్ణుడులను వూహించు కొంటే తెలుగు వాడి మదిలో మెదిలేది రామారావు రూపమే. అంతగా ఆ పాత్రలకు అతికి పోయారాయన. లవకుశ చూస్తున్నంత సేపూ తెర మీద ఎన్టీఆర్ నటనను వీక్షిస్తున్నామన్న భావన కలుగదు; ఆ శ్రీరామ చంద్రుడ్నే దర్శిస్తున్న భ్రాంతి కల్గుతూంది. ఎందరు నటులకు సాధ్యమీ అద్భుత కళా నైపుణ్యం?

రావణా సురుడు, దుర్యోధనుడు వంటి ప్రతి నాయక పాత్రలకు ఉదాత్తతను, వారి పట్ల జనంలో సానుభూతిని పెంచింది రామారావు గారి నటనే! తన మనోభిప్రాయాల కనుగుణంగా ఆయా పాత్రలను మలచి, పురాణాలలో వారికి జరిగిన అపకారాన్ని తొలగించి, వారి ప్రతి నాయకత్వానికి గల కారణాలను విశ్లేషించి, కథగా రూపొందించి, అదే నిజమైన పురాణంగా జనం చేత మెప్పించిన ఘనుడాయన. పండితులు, ఛాంధస వాదులు ఈ ధోరణిని నిరసించినా లెక్క చేసే వారు కాదు. తానే చండ శాసనుడిగా ప్రవర్తించే వారు. ఆయన ఎదుట నిలబడి మాట్లాడ డానికి కొమ్ములు తిరిగిన సినీ యోధులే గడగడ వణికే వారంటే అత్యుక్తి కాదు. తను చెప్పిందే జరిగి తీరాలని పట్టుబట్టి, శాసించి, సాధించే వారు.

ఆ నిరంకుశత్వం, ఆ జన సమ్మోహనా పరత్వం, ఆ పాండితీ ప్రకర్షత్వం, ఆ ఉచ్ఛారణా గాంభీర్యం, ఆ హృదయ వైశాల్యం, ఆ నిర్భీతి, ఆ పట్టుదల, ఆ దీక్ష ఆ దక్షతలన్నీ ఆయన తోటి ఆయన రాజకీయ జీవితంలోనూ ప్రవేశించాయి. ఆంధ్ర దేశం అత్యంత దుర్భర రాజకీయ దగుల్బాజీ పోకడలతో సతమత మౌతుండిన చారిత్రక సంధి సమయంలో రాజకీయ అరంగేట్రం చేశారాయన. అనాటికి కాంగ్రెస్‌కు రాష్ట్రంలో ప్రత్యామ్నాయం లేదు. ఆ ధైర్యంతో కాంగ్రెస్ వాదులు, నాయకులు రాజకీయాన్ని భ్రష్టు పట్టించారు. అవినీతి వెయ్యి తలలుగా, వెర్రి తలలుగా వికటాట్ట హాసం చేస్తూండింది. పదవుల ప్రాకులాటలో కాంగ్రెస్ నాయకులు ఆబోరార్గా, ఆర్భుడు గాళ్లుగా మారిపోయి ఢిల్లీ వీధులలో ఆంధ్రుల పరువు మంట గల్పుతుండినారు. పరమ రోతగా, జుగుప్సాకరంగా వుండింది పరిస్థితి. ఆ దశలో, ఆ స్థితిలో ఎన్టీఆర్ రంగ ప్రవేశం ఒక మహా ప్రభంజనం వలె పుర్రూత లూపింది. ఆంధ్రుల ఆత్మ గౌరవం నినాదంతో ఆయన తెలుగు తేజాన్ని విశ్వ వ్యాపితం చేశారు. ఆయనలో జనం ఒక రక్షకుడ్ని, ఒక పరిపాలకుడ్ని, ఒక పేదజన బాంధవుడ్ని వీక్షించారు. కాంగ్రెస్ వాదులను నామ రూపాల్లేకుండా నాశనం చేసి ఆయన నిలబెట్టిన పూచిక పుల్లను సైతం ఘనతర మెజారిటీతో గెల్పించారు. ఆంధ్ర రాష్ట్రంలో ఒక రాజకీయ ప్రళయం



పదవిలో వున్నా ఇటువంటి వేషాలతో జనం ముందుకు రావడానికి సంకోచించే వారు కాదు.

సృష్టించారు; తుఫాన్ గాలులు పుట్టించారు.

1982 లో జరిగింది అద్భుతం. అనాటి నుంచి మరణించే వరకు పద్నాలుగేళ్ల పాటు రామారావు గారు తెలుగు రాజకీయాలనూ సినిమాల వలెనే శాసించారు. అధికారంలో వున్నా,

కొరవ 7 పేజీలో

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

...s (P) Ltd.,
...003.
...guration of
...n
... 11.30 a.m.
by
Sri R.K. GHOSH
D.G.M., (Field Sales) TELCO, CALCUTTA
with auspicious presence of
Sri P. RAVI SHANKAR
R.M. TELCO, MADRAS.
1.00 P.M.
LUNCH
2.30 P.M.
CUSTOMERS MEET
...CADES OF DEDICATED SERVICE
M.R. GANGADHAR
Managing Director

## వంశానికొక్కడు-

9 పేజీ కొరవ

నాయకుడు, అతని భార్య (అన్నపూర్ణ) లకు దత్త పుత్రుడిగా వెళ్తాడు. బాల్యదోను చంపాడన్న నేరం మీద తండ్రిని కోర్టుకు లాగుతాడు రాజా. కాని అసలు హంతకుడు చక్రపాణి మిత్రుడని (కోట శ్రీనివాస రావు) తెలుస్తుంది. రాజా దుష్ట శిక్షణ జరుపుతాడు. చెల్లెలు వివాహం, తన వివాహం జరుపుకొని కథ సుఖాంతం చేస్తాడు.

పరుచూరి బ్రదర్స్ వ్రాసిన కథకు దర్శకుడు చక్కని స్క్రీన్‌ప్లే వ్రాసుకొని చిత్రాన్ని పట్టుగా నడిపాడు. ప్రధాన సన్నివేశాలన్నీ చక్కగా చిత్రీకరించారు. తండ్రి అభిప్రాయాలతో విభేదించ లేక రాజా కార్మిక నాయకునికి దత్తు పోయిన సన్నివేశం బాగుంది. ఏకైక కుమారుడైన రాజా వెళ్లిపోయిన తర్వాత తండ్రి హృదయం పరితపించిన విధానం బాగా చూపించబడింది. తన కుమారుణ్ని మరలా తన వద్దకు చేర్చు కునేందుకు తన కుమారుణ్ని ప్రేమిస్తున్న అమ్మాయికి (ఆమని) తన ఫ్యాక్టరీలో ఉద్యోగ మిచ్చి తన కుమారుణ్ని మీదకు పురమాయించటం తండ్రికి కుమారుని మీద వున్న ప్రేమను బలంగా వ్యక్తం చేస్తుంది.

దర్శకుడు పాత్రలను బాగా నడిపించారు. ముఖ్యంగా రాజా పాత్ర బాలకృష్ణ ఇమేజికి తగ్గట్టుగా మలిచారు. బాలకృష్ణ అన్ని సన్నివేశాల్లోనూ, ముఖ్యంగా పతాక సన్నివేశాల్లో, ఫైటింగుల్లో తన నటనా శక్తిని నిరూపించుకున్నారు. ఇద్దరు హీరోయిన్లు ఆమని, రమ్యకృష్ణలతో శృంగార నృత్యాలతో ప్రేక్షకులకు ఆనందం అందించారు. సత్య నారాయణ, కోట శ్రీనివాస రావు, బాలయ్యలు గొప్పగా నటించారు. బాబూ మోహన్, బ్రహ్మానందం, శివాజీ రాజా, తనికెళ్ళ భరణి హాస్యం కథలో భాగంగా వినోదింప జేసింది. అయింతే అన్నపూర్ణ మాతృ ప్రేమను గొప్పగా వ్యక్తం చేసింది.

పరుచూరి బ్రదర్స్ మాటలు చిత్రానికి మంచి ఊపు నిచ్చాయి. మాటలు, పాటల సన్నివేశాలను స్వామి కెమెరా సహజంగా రూపొందించింది.

## షేర్ లోకం

2 పేజీ కొరవ

పేరుతో బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయాలి! ఇదంతా చాలా ఆలస్యంతో కూడిన పనులు. ఒక్కొక్కసారి 15 రోజుల సమయం తీసు కొంటుంది. హవాలా డీలరు కేవలం గంటల వ్యవధిలో ఇంటికి డబ్బు చేరుస్తారు. విదేశాల నుంచి ఇక్కడి వారికి బ్యాంక్ ద్వారా ఎంత ధనం పంపినా ప్రభుత్వం అభ్యంతరం చెప్పదు; అనేకం బ్యాక్స్ గొడవలా తప్పవు; అయినప్పటికీ అధిక శాతం మంది బ్యాంక్ నిబంధనల న్యూసెన్స్ తప్పించు కోవడానికి హవాలా డీలర్లనే ఆశ్రయిస్తుంటారు.

దీనివల్ల దేశానికి జరిగే ప్రధాన నష్టం - అధికారికంగా రావలసిన విదేశీ మారక ద్రవ్యం రాక పోవడం; నల్ల ధనం చేతులు మారడం. చట్ట పరంగా ఇది పెద్ద నేరం కాదు. 'ఫెరా' నిబంధనలూ ఇందులో కొంత భాగం వరకు మాత్రమే వర్తిస్తాయి. భారత దేశం లోపల జరిగే హవాలా లావాదేవీలు మాత్రమే చట్టం ప్రకారం నేరం. భారత దేశం డాలర్లు దొంగ చాటున విదేశాలకు పంపడం, ఎగుమతులలో అండర్ ఇన్వాయిస్ చేసి కొంత డాలర్ల సొమ్మును విదేశాలలోనే దాచి పెట్టడం వంటివి ఫెరా నిబంధనల పరిధిలోకి వస్తాయి.

రాజకీయ పార్టీలకు విదేశాలలో వుండే స్నేహితులు హవాలా ద్వారా ఎన్నికల నిధులకు చందాలు పంపడం; పనులు చేయించుకొని లంచాలు పంపడం సర్వ సాధారణ విషయం. పెద్ద పెద్ద నాయకులకు స్వదేశంలో పలెనే విదేశాలలోనూ అభిమానులు, అను చరులు వుంటారు. వారు వీరికి చందా లివ్వడం నేరం కాదు కాని, ఆ డబ్బు బ్యాంకుల ద్వారా వస్తే వీరు అనేకం బ్యాక్స్ లెక్కలు చూప వలసి వస్తుంది - గిఫ్ట్ ట్యాక్స్‌ల వంటివి కట్ట వలసి వస్తుంది. అందువల్ల హవాలా మీద ఆధార పడతారు.

హవాలా వ్యాపార స్థులందరూ సాధారణంగా తమ లావాదేవీలను చిన్న పుస్తకాలలో, డైరీలలో గుర్తు రాసు కొంటుంటారు. అటు వంటి డైరీయే ఇప్పుడు దొరికింది.

-డాక్టర్ ఎ.దుర్గాప్రసాద్

## పంచాంగం

### పండుగలు

26 తేది శుక్రవారం రిపబ్లిక్ దినోత్సవం

27 తేది శనివారం రథసప్తమి

### ముహూర్తములు

22 తేది సోమవారం పగలు 11.35 గంటలకు మేష లగ్నమున గృహారంభ వ్యాపార ప్రారంభములకు

25 తేది గురువారం ఉదయం 4.44 గంటలకు ధనుర్లగ్నమున గృహారంభ, గృహ ప్రవేశ, వివాహములకు

27 తేది శనివారం ఉదయం 4.36 గంటలకు ధనుర్లగ్నమున గృహారంభ, గృహ ప్రవేశ, వివాహములకు సుముహూర్తము లున్నవి.

### జనవరి తిథులు

పుష్య బహుళ

తే 20 శని అమావాస్య రా.గ. 7.20 వ

తే 21 ఆది పాడ్యమి సా.గ. 5.20 వ

తే 22 సోమ విదియ సా.గ. 2.54 వ

తే 23 మంగళ తదియ ప.గ. 1.00 వ

తే 24 బుధ చతుర్థి ప.గ. 11.25 వ

తే 25 గురు పంచమి ఉ.గ. 10.08 వ

తే 26 శుక్ర షష్ఠి ఉ.గ. 9.24 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ


నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ జపాన్‌వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రాడక్ట్స తయారీదారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.

నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్‌వారి సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (I) Ltd, Nellore


బలాదిలేహ్యం

నరముల బలహీనత, గుండె దడ, ఆయాసము, బ్లడ్ ప్రెషరు మొదలగు వ్యాధుల పై పని చేయును. జీర్ణశక్తి, రక్తవృద్ధి, బలము, ఉత్సాహమును కలిగించును. 200 గ్రాము సీసా రూ.45/- మా వద్ద ప్రత్యేక ఆయుర్వేద ఔషధములు లభించును.

జనార్దన ఆయుర్వేద ఫార్మసీ
4/607, ఉస్మాన్‌సాహెబ్‌పేట
నెల్లూరు, - 524 002.



# జన సూ

జన సూర్యుడు అస్తమించాడు!

నాలుగు దశాబ్దాలకు పైగా తన అద్భుత కళానైపుణ్యంతో, రాజకీయ సమ్మోహనా శక్తితో తెలుగు జన హృదయాలను దీప్తిమంతం జేసిన, మర్త్యం దిన మార్తాండుడి వలె ప్రకాశించిన ఒక తెలుగు తేజం అంతరించి పోయింది.

తెలుగు వారి కీర్తి ప్రతిష్ఠలను జగద్వి ఖ్యాతం చేసి, ఆంధ్ర జనత ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిల్చిన, దివ్య తేజస్సుతో తెలుగునాడు నంతటినీ కాంతిమంతం జేసిన ఒక తెలుగు వెలుగు చీకట్లో అంతర్ధానమై పోయింది.

నందమూరి తారక రామారావు తిరిగి రాని లోకాలకు తరలి వెళ్లిపోయారు. తననే దేముడిగా భావించి, తనలో తమ అన్నను దర్శించి, తనను తమ హృదయాలలో ప్రతిష్ఠించుకొని ఆరాధించి, అభిమానించిన కోట్లాది ఆంధ్రులను అనాధలుగా మిగిల్చి హఠాత్తుగా అదృశ్యమై పోయారాయన. జన వాహినిని కన్నీటి వరదలో ముంచి శాశ్వతంగా కనుమరుగై పోయారు.

రామారావు గారు పోలికన్నది లేని ఒక మహావ్యక్తి; మహిమాన్విత మూర్తి; మహోదాత్త శక్తి! కోటికో, శత



1984 తుఫాన్‌లో అప్పుడే ప్ర... గాంధీ నెల్లూరు వచ్చినప్పుడు స్వాగత...


INVITATION

**M.G. Brothers Automobil**

DARGAMITTA, NELLORE - 52

*Cordially invite you on the eve of in*

**TELCO**

dealership new show ro

*on Monday the 22nd January 1996*

**Sri K. Rama Rao**
Manager - Vehicle Sales

**Sri Srinivasa Chakravarthy**
Asst.Manager - Vehicle Sales

**Sri L.A. Shirgur**
Service Manager - Vehicles

**Sri S. Deenadayaulu**
Deputy Manager - Vehicle Service

*will also particpate*

TATA

WITH D


# కావలి వైద్యమే కారణమా?

మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు గారి హఠాన్మ రణానికి కారణమేమిటి? ఆయన వయస్సు, గత మూడేళ్లుగా అనారోగ్యం, బైపాస్ సర్జరీ, పక్షవాతం స్ట్రోక్ తదితర సమస్య లన్నిటినీ పరిగణనలోకి తీసుకున్నప్పుడు ఆయన హఠాన్మరణం అర్థం చేసుకో దగినదే. అందులోనూ ఆయనిటీవల కొన్ని రోజులుగా బాగా నలతగా కన్పడే వారు. అందువల్లే గత రెండు నెలలుగా ఇల్లు విడిచి బయటకు రాలేదు; ఏ పర్యటనా చేయలేదు. లక్ష్మీపార్వతి ఒక్కరే రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఈ లోపాన్ని సరిదిద్ద డానికి ఫిబ్రవరిలో విజయ వాడలో పెద్ద బహిరంగ సభ జరపాలను కున్నారు.

ఈ స్థితిలో ఆయన్ను మరింత ఆరోగ్య వంతుడ్ని చేయడం కోసం లక్ష్మీపార్వతి చాలా తపన పడ్డారు. పార్లమెంట్ ఎన్నికల లోగా చలాకీగా కన్పించ కుంటే ప్రజలు అపార్థం చేసు కొంటారని భయపడి ఆమె పలు వైద్యాలు చేయించారు. దానిలో భాగంగా నెల్లూరు జిల్లా కావలికి చెందిన ఒక వైద్యుడు మాగ్నటిక్ థెరపి అనే నూతన వైద్య ప్రక్రియ అమలు చేస్తుండి నాడట. ఈ వైద్య విధానం ఏమిటో తెలియదు; అందు కోసం ఏవి పరికరాలు, మందులు వాడే వారో కూడా తెలియదు. కాని ఇది ప్రారంభించిన తర్వాత తనకు వళ్లు తేలి పోయినట్లు వుంటున్నదని, అప్పుడప్పుడు లోపలి నుంచి సెగలు క్రక్కుతున్నట్లు అన్పిస్తున్నదని చెప్పే వారట. రెండు, మూడు రోజుల క్రితం కూడా ఇదే ఫిర్యాదు చేశారట. ఆ వయస్సులో ఇటువంటి వైద్య ప్రక్రియలు భరించ లేకనే ఆయన హృదయ చలన మాగి పోయిందా? ఏమో!

జనం ముందుకు వచ్చినప్పుడు చలాకీగా కన్పింప జేయడానికి శ్రీమతి లక్ష్మీపార్వతి డాక్టర్ అనిల్ కుమార్ అనే ఒక వైద్యుడి ద్వారా ప్రత్యేక చికిత్స చేయిస్తుండేదని ఒక పుకారు. ఆయన తరచు స్టెరాయిడ్ ఇంజక్షన్లు ఇస్తుండే వారట. అవి దేహ దారుఢ్యాన్ని దెబ్బ తీసి వుంటాయని ఒక సందేహం.

రామారావు గారి మరణ సమయం పట్ల కూడా కొన్ని ప్రశ్నలున్నాయి. ఆయన ఇంట్లో పని చేసే ఒక ఉద్యోగి చెప్పిన ప్రకారం రామారావు గారు నిద్రలోనే మరణించి వుండా లంటారు. రోజూ వేకువన రెండున్నర గంటలకు లేచి, మసాజ్ చేయించుకొని, ఆ తర్వాత వ్యాయామం చేయడం ఆయన కలవాటు. కాని ఆ రాత్రి ఆయనకు మసాజ్ జరగ లేదట. అందువల్ల వ్యాయామం సమయంలో కుప్ప కూలి పోయారన్నది సందేహించ వలసిన విషయం. రామారావు గారిని మొదట చూసింది డాక్టర్ మహాలక్ష్మి. ఆమె లక్ష్మీపార్వతి పర్సనల్ డాక్టర్. ఆమె గైనకాలజిస్ట్. రామారావు గారిని పరీక్షింప జేయడానికి ఆమెను ఎందుకు పిల్చారు? ఆమె చేయ గల్గిన వైద్యం ఏమి వుంటుంది? కార్డియాలజిస్ట్ సోమరాజును ఆ తర్వాత చాలా సేపటికి గాని పిలువ రాలేదు. ఆయన వెళ్లేటప్పటికి ఎన్టీఆర్‌లో వూపిరి లేదు.

కొరవ 7 పేజీలో



లక్ష్మీపార్వతి తనలో సగమని చెప్పడమే కాదు, ఇట్లా ప్రదర్శించేవారు కూడా!